# అత్త - ఆరళ్ళు

## తెలంగాణ పల్లె పాటలు

అత్తనువు బెట్టిన ఆరల్లకల్ల

అట్లబోయి అడవిలో మానుగానైతి

మానన్న గానైతి మంచె వేతూరు

అక్కన్న గానైతి మేకలారగించు

కాయన్న గానైతి కాకు లారగించు

పండన్నా గానైతి పక్షులారగించు

బలుడు మా తండ్రి పాను బిండగ

బంగారు చెంబులో ధార గానైతి

సిరిదేవి మాయమ్మ చల్ల చేయగ

చిల్లిపోయి కవ్వాన చితుపగానైతి

Keywords: telangANA palle pATalu, atta aaraLLu, mEkalu, bangAru chembu, siridEvi, panDu, mAnanna, atta, aDavilO mAnu